## వజ్రకరూరులో కిశోర వికాసం సమావేశం



కిశోర వికాసం పోస్టర్లను ప్రదర్శిస్తున్న అంగన్వాడీలు

**ఉరవకొండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం కిషోర వికాసం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఐసిడిఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సిడిపిఓ డాక్టర్ బి.ఎన్. శ్రీదేవి, ఏసిడిపిఓ ఎల్లమ్మ మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు వయసుగల కిశోర బాలికలకు, బాలింతలకు జూన్ 10 వరకు వారంలో రెండు రోజులు సమావేశాలు ఏర్పాటు చేసి వారికి విద్య, సామాజిక, ఆర్థిక సాధికారత సాధించే విధానం గూర్చి తెలియజేయాలన్నారు. ఈ సమావేశం కిశోర వికాసం కమిటీ అధ్వర్యంలో జరుపాలని ఈ కమిటీలో ఏఎన్ ఎంఎస్ ఏఎన్ ఎంఎస్ఏ ఆశ కార్యకర్త వివోఏ ఉంటారన్నారు. సమావేశం సందర్భంగా బాల్య వివాహాలకు సంబంధించిన వీడియోలు ప్రొజెక్టర్ ద్వారా చూపించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, వెలుగు ఏపీఎం తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం సెక్టార్ సమావేశం నిర్వహించి ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, పెరుగుదల అభివృద్ధి, అంగన్వాడీ కేంద్ర నిర్వహణ ఐదు సంవత్సరాల వయసు దాటిన పిల్లలకు స్నాతకోత్సవం పిపి1, పిపి2 నిర్వహణ తదితర అంశాలను వివరించారు.

## బాల్య వివాహాలు జరుగకుండా గట్టి నిఘా కొనసాగించండి

**-సమీక్షా సమావేశంలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని**



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ పావని

**ఉరవకొండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు జరుగకుండా గట్టి నిఘా కొనసాగించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో సోమవారం ఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగకుండా సిబ్బంది కిశోర బాలికలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని సూచించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీలు రాకుండా తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి విస్తృతంగా తెలియజేయాలన్నారు. ఎన్‌సీడీ సీడీ సర్వే త్వరితగతిన పూర్తీ చేయాలని ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన సర్వే చేయాలన్నారు. కిల్కారి మొబైల్ హెల్త్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ వినియోగించుకొనేలా గర్భిణీ స్త్రీల ఫోన్‌లో కిల్కారి నంబర్ నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఎంఎల్‌హెచ్‌పీ/ సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలు చేయాలి

**-ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో మొదలైన రిలే నిరాహార దీక్షలు**



రిలే నిరాహార దీక్షలు ప్రారంభమైన దృశ్యం

**ఉరవకొండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

ఉద్యోగులకు ఉద్యోగ భద్రత సర్క్యులర్ 1/2019 ను వెంటనే అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సోమవారం ఉరవకొండ ఆర్టీసీ డిపోవద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. అసోసియేషన్ డిపో సెక్రెటరీ ఎం.నారాయణస్వామి ఆధ్వర్యంలో జరిగిన మొదటిరోజు జరిగిన రిలే నిరాహార దీక్షల్లో రీజినల్ నాయకులు డ్రైవర్లు సి.బాలకృష్ణ, డిపో నాయకులు జి.వలి, మహిళా నాయకులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అక్రమ సస్పెన్షన్లు, రిమూవల్స్‌ను ఆపాలని, గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలన్నారు. ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని కొనసాగించాలని, ఏపీఎస్ ఆర్టీసీలో మాదిరిగానే క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలని, 114 జీవోలో పొందుపర్చిన మేరకు నైట్ అవుట్ అలవెన్స్‌లను 150 రూపాయల నుండి 400 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించిన విద్యార్థికి సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

**అమరాపురం ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

అమరాపురం గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ మంజునాథ్, శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనితల కుమారుడు వికాస్ రెడ్డి అనంతపురం శ్రీ చైతన్య పాఠశాలల్లో చేరుతూ10 తరగతి యందు 600 మార్కులకు గాను 596 రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకు అనంతపురం జిల్లా స్థాయిలో జిల్లా టాపర్ గా నిలిచి అనంతపురం కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా అవార్డు కూడా స్వీకరించారు. ఈ సందర్భంగా అమరాపురం తహసీల్దార్ లక్ష్మీ నరసింహం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం నందు శాలువ పూలమాలలతో సన్మానం చేసి స్వీట్లు పంచారు. అదేవిధంగా టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, ఏఎస్ఐ రామాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ రజత కుమారి ,చెరువుఆయకట్టు అధ్యక్షుడు గురుసిద్ధప్ప, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ 10 తరగతిలో టాపర్ గా నిలిచి అమరాపురంనకు మంచి పేరు తీసుకొచ్చావని, ఇదే స్థాయిలో బాగా చదివి అత్యున్నత పదవిని అలంకరించి గ్రామానికి తల్లిదండ్రులకు చదివించిన పాఠశాలకు మంచి పేరు తీసుకోరాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి వికాస్ రెడ్డికి స్వీట్లు తినిపించి అధికారులు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## గేట్స్ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభ



ఇంజనీరింగ్ విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**గుత్తి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

గుత్తిలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ప్రథమంగా నిలిచారు. ఇండియా డిజైన్ వీక్ అనే సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తమ సృజనాత్మకత మరియు సమస్యల పరిష్కారం నైపుణ్యాలకు తమ ప్రతిభ కనపరిచేందుకై చెన్నై వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిటి అకాడమీ సభ్య దక్షిణ భారతదేశంకు చెందిన 150 ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈవెంట్లో పాల్గొన్నారు. ఇందులో గేట్స్ విద్యార్థులు బాల ఆదిత్య, మహమ్మద్ సోహెల్, విశ్వనాథ్, జగన్‌మోహన్‌లు రోబోటిక్ ఆర్మ్ అన్న అంశంలో ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని సోమవారం కళాశాల ఎండి రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ప్లేస్‌మెంట్ అధికారి తన్వీర్, హెచ్ఓడి డాక్టర్ ఖయ్యూం తదితరులు అభినందించారు.

## గ్రంథాలయ వేసవి శిబిరాలు ప్రారంభం



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

**కంబదూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

వేసవి శిక్షణలో భాగంగా కంబదూరు మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సోమవారం వేసవి శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సత్యం బాబు విద్యార్థులకు కథలు చదవడం, చిత్రలేఖనం , తెలుగు పద్యాలపై తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవంపై ర్యాలీ

**అగళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**



ర్యాలీలో పాల్గొన్న డిఆర్‌డిఏ వెలుగు సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, జడ్పిటిసి

మండల కేంద్రమైన అగళిలో పౌష్టికాహార పక్షోత్సవంపై జడ్పిటిసి ఉమేష్, ఐసిడిఎస్ శాఖ వారి ఆధ్వర్యంలో ర్యాలీని ర్వహించారు. ఇలాంటి పౌష్టికాహార వారోత్సవాలు ర్యాలీలు నిర్వహంచడం వల్ల చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలు ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుస్తుంది. ఇలాంటి అవగాహన కార్యక్రమాల వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, ఏపిఎం సురేష్, సర్పంచు లక్ష్మమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులలో పోషకాహార లోపం లేకుండా చూడండి

**బత్తలపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**



తల్లుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసిడిపిఓ

అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులలో పోషకాహార లోపం లేకుండా చూడాలని ఏసిడిపిఓ సునంద తల్లులకు, అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు. సోమవారం పోట్లమర్రి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని సూపర్వైజర్ దేవమణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిడిపిఓ మాట్లాడుతూ చిన్నారుల వచ్చే పోషకాహార లోపాన్ని గుర్తించి తగిన విధంగా ఆహారం అందించాలని సూచించారు. అనంతరం గ్రోత్ మానిటరింగ్, శ్యామ్, మ్యామ్, పోషకాహార లోపం వున్న పిల్లలకు అధిక శక్తినిచ్చే ఆహార పదార్థాలు, స్థానిక, చవకగా లభించే ఆహారపదార్థాల గురించి, పోషకాహార లోపం వున్న పిల్లల సంరక్షకులతో భావోద్వేగ మద్దతును అందించడానికి పోషకాహార పద్ధతులు మొదలైన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, బత్తలపల్లి సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమార్తె వివాహానికి రండి : ఎమ్మెల్యే అమిలినేని

**ఏప్రిల్. 28.శెట్టూరు. ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని. ఎమ్మెల్యే కార్యకర్తలను కోరడం జరిగింది. అనంతపురం జిల్లా కేంద్రంలో మే నెల 16న నా కుమార్తె శ్రీ చరిత, ముత్తినేని రాజగోపాల్ కుమారుడు రాహుల్ ఆదిత్యల వివాహం జరగనుంది.. కావున మండలంలో ఉన్న కూటమి నాయకులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి వదువరులను ఆశీర్వదించాలని కోరారు.. ప్రతి ఇంటికి వచ్చి నేను స్వయంగా ఆహ్వానించాల్సి ఉన్న సమయాభావ రీత్యా నా కుటుంబ సభ్యుల చేత పెళ్లి పత్రికలు అందించానని తప్పకుండా అన్యదా బావించకుండా పెళ్ళికి రావాలని టీడీపీ సీనియర్ నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. కూటమి నాయకులను కార్యకర్తలను. కోరారు.

## పది ఫలితాలలో శెట్టూరు మండల టాపర్ మహేష్ కు ఘన సన్మానం

**ఏప్రిల్. 28.శెట్టూరు. ప్రభాతవార్త.**

మండల శాఖ ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో మండలం టాపర్ గా లక్ష్మంపల్లి ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి వడ్డే మహేష్ 584 మార్కులు సాధించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ శెట్టూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అంతకుముందు ఉత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థి విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు. విద్యార్థి విద్యార్థులను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి జోనల్ కార్యదర్శి బి బొమ్మయ్య , రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణ, జిల్లా ప్రత్యేక ఆహ్వానికులు ఈరన్న మండల ప్రధాన కార్యదర్శి మురళి మరియు మండల సీనియర్ నాయకులు ఎర్రిస్వామి నాయకులు వీరభద్ర, నగేష్, షాషావలి ఖాన్ ,సిద్ధార్థ,ఉమా మహేష్. భారీ ఎత్తున గ్రామస్తులు. పాల్గొన్నారు

## ప్రైవేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలి

**కొత్తచెరువు ఏప్రిల్ 28 ప్రభాతవార్త.**

విద్య హక్కు చట్టం 2009 ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి కి ఉచిత అడ్మిషన్ల ప్రారంభం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా హక్కు చట్టంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలలో 2025-26 విద్యా సంవత్సరంలకు పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత అడ్మిషన్స్ కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప మరియు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ పి దేవరాజ్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులు పాఠశాల విద్యాశాఖ వెబ్సైట్ www.cse.ap.gov.in ద్వారా మే 2 నుండి మే 19 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు. జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలలో ఏప్రిల్ 30, 2025 లోపు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా కోరారు.

## గ్రంథాలయాలకు వచ్చి జ్ఞాన సంపదని పెంపొందించుకోండి

**- గ్రంథాలయ అధికారి వన్నూరుస్వామి.**



శాఖ గ్రంథాలయంలో మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారి

**కణేకల్లు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**

గ్రంథాలయాలుకు వచ్చి జ్ఞానాన్ని పెంచుకోవాలని, జ్ఞానానికి చిరునామా గ్రంథాలయాలే అని గ్రంథాలయ అధికారి వన్నూరుస్వామి తెలిపారు. కణేకల్లు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో ఏప్రిల్ 28వ తేదీ నుండి జూన్ 6వ తేదీవరకు విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని గ్రంథాలయ అధికారి తెలిపారు. అందులో భాగంగానే సోమవారం వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. సరస్వతి దేవి ఫోటోకు పూలమాలవేసి పూజ నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు పుస్తకంపై బాల దశ నుంచే మక్కువ పెంచుకుని పుస్తకాలు చదివించడం రిసోర్స్ పర్సన్ నవీన్ చే స్పోకన్ ఇంగ్లీష్ మరియు కథలఉ చెప్పించడం కథలు పుస్తకాలు చదివించడం వారిలోఎని సృజనాత్మక పెంపొందించేలా డ్రాయింగ్, చెస్, ఆటలు మొదలగునవి నిర్వహించారు. అనంతరం గ్రంథాలయ అధికారి వన్నూరుస్వామి మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు ప్రతిరోజు కణేకల్లు శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తామని ఆశక్తి ఉన్న విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**రాయదుర్గం టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

పట్టణంలోని విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 2005-06సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉన్నత స్థానాల్లో విధులు, నిర్వహిస్తున్న సుమారు ఇరవై మంది విద్యార్థులు సమ్మేళనంలో ఆనందంగా పాల్గొని తమచిన్న నాటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ముంబై, బెంగళూరు, రామచూరు తదితర పట్టణాల్లో ఉద్యోగాలు చేసుకుంటున్న అందరూ తమ విద్యాబుద్దులు చెప్పిన ఉపాధ్యాయులు జనార్దన్, ఎర్రిస్వామి, తిప్పేస్వామి, గౌరీశంకర్, వీరభద్ర, కిషోర్‌కుమార్, వందన, నిర్మల, కళావతి, కృష్ణవేణి తదితరులను ఘనంగా సన్మానించి ఉపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే పాఠశాల కరెస్పాండెంట్ మీనాకుమారి, నాగరాజుల దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కళ్యాణ్, దేవి, శిల్ప, బండి నికిత, లోకేష్ రెడ్డి, సతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని అన్ని చెరువులు నింపండి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు

**మడకశిర ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలోని ఏ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన జిల్లాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గ అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన జిల్లాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ, జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, స్రామాట్ మధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా శ్రీనివాసులు మరియు రేకులకుంట హనుమంత రాయుడు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో మడకశిర నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంతం రైతులు వ్యవసాయ ఆధార జీవితం గడిపే వాళ్ళు అని ఇక్కడ నివసించే వాళ్లకు సాగు మరియు త్రాగునీరు కావాలని అదేవిధంగా హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి నియోజకవర్గంలో ఉన్న 125 చెరువులను నింపాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కాలువను వెడల్పు చేయకుండా ఏదైతే లైనింగ్ పనులు చేపడుతున్నారో అది ఆపి కాలువ వెడల్పు చేసి చెరువులకు అవసరమైన నీరు అందించి నియోజకవర్గం లో ఉన్న రైతులను కాపాడాలని కోరారు. అదేవిధంగా ఏదైతే విభజన చట్టంలోని హామీలు ఉన్నాయో అవి అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మడకశిర భార్ అసోసియేషన్ అధ్యక్షులు అశ్వత్తనారాయణ వైసిపి నాయకులు సత్యనారాయణ కేవీపీఎస్ నాయకులు రామాంజనేయులు ముస్లిం ఐక్యవేధిక నాయకులు వసీమ్ బేగ్ జబీ విద్యార్థి సంఘం నాయకులు ఉమేష్ ఈరేశ్ బీఎస్పీ నాయకులు కృష్ణ లిబరిసషన్ పార్టీ నాయకులు కన్యాకుమారి ఐసా నాయకులు శివకుమార్ మరియు మడకశిర నియోజకవర్గ రైతులు పాల్గొన్నారు

## రీసర్వేతో భూ సమస్యలు తీరతాయి

**బత్తలపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**



తహసిల్దార్ స్వర్ణలత

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే నిర్వహించడం వల్ల గ్రామాలలో భూ సమస్యలు తీరుతాయని, రైతులు కూడా రీసర్వేకు సహకరించాలని తహసిల్దార్ స్వర్ణలత పేర్కొన్నారు.సోమవారం బత్తలపల్లి రెవెన్యూ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో పలు రెవెన్యూ గ్రామాలలో రీసర్వే చేశామని ప్రస్తుతం దంపెట్ల, మాల్యవంతం రెవిన్యూ గ్రామాలలో రీసర్వే నిర్వహిస్తున్నామన్నారు. రీసర్వే వల్ల భూ తగాదాలు తగ్గుతాయని రాబోయే రోజులలో రైతుల మధ్య భూ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉండవన్నారు. రి సర్వే చేసే సమయంలో ఆయా పొలాలకు సంబంధించిన రైతులు తప్పనిసరిగా హాజరుకావాలని గట్లు వద్ద, భాగ పరిష్కారాలు రీ సర్వే వల్ల సమస్య పరిష్కారం అవుతాయన్నారు. రైతాంగానికి ఉపయోగపడేలా రీసర్వే ఉన్నందున రైతులు సర్వే అధికారులకు సహకరించి తమ పొలాలను సర్వే చేయడానికి తోడ్పాటు అందించాలన్నారు. సమావేశంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ షణ్ముకుమార్, సర్వేయర్ జోసేఫ్ తదితరులున్నారు.

## 30న జగజ్యోతి బసవేశ్వరస్వామి 894వ జయంతి వేడుకలు

**ఉరవకొండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

జగత్‌జ్యోతి బసవేశ్వరుని 894వ జయంతి వేడుకలను స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ ఈనెల 30వ తేదీన బుధవారం ఉరవకొండ పట్టణంలో ప్రతి ఏడాది తరహాలోనే వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఉరవకొండ వీరశైవ సమాజం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. గవిమఠం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి, ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి ఆశీస్సులతో పట్టణంలోని గాంధీ బజారులోవున్న పేట బసవేశ్వరస్వామి ఆలయంలో బసవేశ్వరుని మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, విశేష పూజలు, మధ్యాన్నం ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు పేట బసవేశ్వరుని ఆలయం నుండి జగత్ జ్యోతి బసవేశ్వరుని చిత్రపటంను ఎడ్లబండిలో కొలువుదీర్చి పట్టణ వీధుల్లో ఎడ్లబండ్ల భారీ ఊరేగింపు కొనసాగుతుందన్నారు. వీరశైవులు, భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## బడి పిల్లల ఆరోగ్యం పై అంగన్వాడిలకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కేశవులు

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

స్థానిక ఐ.ఎం.ఎ హాల్ నందు సోమవారం సాయంత్రం హిందూపురం మండల అంగన్వాడీ టీచర్లకు బడి పిల్లల ఆరోగ్యం పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. చిన్నపిల్లల వైద్యుల సమాఖ్య వారి " సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య" బడిపిల్లల ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించగా సిడిపిఓ శాంతి హాజరయ్యారు. ఇది శ్రీసత్య సాయి జిల్లా చిన్నపిల్లల వైద్యుల సమాఖ్య వారి 25వ కార్యక్రమమని డాక్టర్ కేశవులు చెప్పారు. తనతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక చిన్నపిల్లల వైద్యులు రామచంద్ర రావు, కార్యక్రమానికి విచ్చేసిన అంగన్‌వాడి టీచర్స్‌కు, సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య ప్రోగ్రాం కోఆర్డినేటర్, హిందూపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి రిటైర్డ్ మెడికల్ సూపరింటెండెంట్, జిల్లా చిన్నపిల్లల వైద్యుల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ కే.కేశవులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

**గోరంట్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**



గ్రంథాలయ వేడుకల్లో ప్రముఖులు

పట్టణంలోని గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ అధికారి రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఏపిఎస్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, సేద్య నిర్మాత జిఎం సురేష్, గ్రామ పెద్దల సమక్షంలో వేసవి శిక్షణా తరగతులుతో పాటు ప్రతిభ కనపరిచిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఘనంగా సన్మానం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాతో సత్కరించి పుస్తకాలు, పెన్నులు, మితాయిలు పంచిపెట్టారు. జీవితంలో విద్యలో అత్యున్నత శిఖరాలకు రాష్ట్ర వ్యాప్తంగా గోరంట్ల మండలాన్ని ప్రత్యేక స్థానంలో తీసుకువెళ్లాలని అందుకు మీకు ఏమైనా ఇబ్బందులు వున్నా గోరంట్ల గ్రంథాలయ అధికారి రమేష్ నాయక్‌కు తెలియచేయాలన్నారు. మీరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవము, తల్లిదండ్రులు, గురువులను గౌరవించి విద్యను క్రమశిక్షణతో అభ్యసిస్తే అత్యున్నతమైన స్థానాలకు వెళ్లగలరని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## జిల్లా టాపర్‌కు ఘనసత్కారం



విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

మండలంలోని సిరివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రక్షిత ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో 591 మార్కులతో ప్రభుత్వ పాఠశాలలో జిల్లా టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని లేపాక్షి మండల రెవెన్యూ కార్యాలయంలో మండల అధికారులు విద్యార్థిని ఘనంగా సత్కరించారు. తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపిడిఓ నరసింహామూర్తి, ఎంఇఓ నాగరాజు, ఏఎస్ఐ మల్లేష్, ఏఓ శ్రీలత, తదితరులు విద్యార్థినికి మెమొంటో అందచేసి ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో ఆ విద్యార్థికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు.

## తిలక్‌నగర్‌లో విస్తృతంగా కార్డెన్‌సెర్చ్

**- అల్లర్లు, గొడవల జోలికి వెళ్ళకండి**



తిలక్‌నగర్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

లేపాక్షి మండల పరిధిలోని తిలక్‌నగర్‌లో డిఎస్‌పి మహేష్ పర్యవేక్షణలో సిఐ జనార్ధన్, ఎస్ఐ మునీర్‌అహమ్మద్ పోలీసు సిబ్బందితో కలసి కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తుల ఇళ్లతో పాటు రౌడీషీటర్లు, ట్రబుల్‌మాంగర్స్ ఇళ్లను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా మదం అమ్మే వారి నివాసాలను తనిఖీ చేశారు. అనంతరం అనుమానాస్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. రోడ్డు భద్రత, బాల్య వివాహాలు, సైబర్‌నేరాలు, శక్తియాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరూ గొడవలు, అల్లర్ల జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సిఐ సూచించారు.

## మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు తెలియజేసిన నారా నాగేపల్లి గ్రామ ప్రజలు

**రొద్దం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

నారనాగేపల్లి పంచాయతీ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు నారనాగేపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఎంతోమంది ప్రజాప్రతినిధులు వస్తున్నారు పోతున్నారు కానీ ప్రజలు విద్యార్థులు వ్యాపారస్తుల సౌకర్యార్థం ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని గత పది రోజుల క్రితం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ దృష్టికి తీసుకుపోగా వెంటనే మా గ్రామానికి ఉదయం సాయంకాలం బస్సు రాకపోకలు కల్పించిందని ఈ సందర్భంగా ఆమెకు మా నారానాగేపల్లి పంచాయతీ తరపున జన్మంతం రుణపడి ఉంటామని తెలియజేశారు అనంతరం గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంతో కేక్ తీసుకుని వచ్చి తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు చంద్రమోళి చిన్నప్పయ్య వీరాంజనేయులు హరీష్ పవన్ కుమార్ క్రిష్టప్ప తిరుపాల్ నాయుడు ఉమాశంకర్ ఆదిశేషు చంద్రశేఖర్ అక్బర్ రుద్ర సురేష్ మనోహర్ నాగభూషణ నాగిరెడ్డి నరసింహారెడ్డిధనుంజయ డీలర్ సోమశేఖర్ బూత్ కన్వీనర్ లక్ష్మయ్య చెరువు ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ వద్ద రైతుల ధర్నా



ధర్నా చేస్తున్న తెదేపా నాయకులు

బ్రహ్మ సముద్రం ఏప్రిల్ 28 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని వేపులపర్తి గ్రామము నందు యూనియన్ బ్యాంక్ మేనేజర్ కు నిరసనగా స్తానిక శాసన సభ్యులు అమి లి నేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు జడ్పిటిసి ప్రభావతమ్మల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్య క్రమం నకు యూనియన్ బ్యాంక్ పరిధిలోని రైతులు భారీ సంఖ్యలో హాజరై బ్యాంక్ మేనేజర్ కు విరుద్ధంగా ధర్నా నిర్వహించారు ఈ సమస్యకు ముఖ్యకారణం. ఈ సంవత్సరం బ్యాంక్ నందు రైతుల తీసుకున్న క్రాఫ్ లోన్ల రెన్యువల్ కు గాను మేనేజర్ అసలు మరియు వడ్డీ తో కలిపి పెడితే రెన్యువల్ చేస్తారని రైతులతో భీష్మించుకునీకూర్చున్నట్లు రైతులు తెలిపారు. రైతులకు సక్రమంగా పంటలు పండక రెన్యూవల్ చేయడానికి డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్న సమయంలో సదరు మేనేజర్ మొత్తం కట్టి రెన్యువల్ చేసుకోండిఅని తెలియజేయడంతో సదరు రైతులు మేనేజర్ను విధివిధాల రైతులు కోరినా ససేమీరా అనటంతో విధిలేని పరిస్థితుల రైతులంతా మూకుమ్మడిగా బ్యాంక్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది.రైతుల చేసి భీష్మించుకుని కూర్చోవడంతో స్తానిక శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు పైఅధికారులతో చర్చించి పరిష్కారానికి కృషిచేయడంతో విధిలేని పరిస్థితుల్లో మేనేజర్ తల వంచక తప్ప లేదు పై అధికారులతో మాటలాడి చివరికి రైతుల మేరకే రుణాలను వడ్డీ కట్టించుకొని రెన్యువల్ చేయడానికి ఒప్పుకున్నారు. ఈ కార్యక్రమానికి స్తానిక టీడీపీ నేతలు కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు.జడ్ పి టి సి ప్రభావత మ్మ.మాజీ ఎంపీ పి మంజుల వన్నూరు స్వామి.క్లస్టర్ ఇంచార్జులు అంకె ఓబులేసు.నాగరాజు మండల స్థాయి టిడిపి నేతలు పాల్గొని సమస్యను పరిష్కరించినందుకు రైతులు వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## విద్యార్థులకు ఆత్మీయ అభినందన

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

జీవితంలో ఏ రంగం లోనైనా రాణించాలంటే కేవలం విద్యతోనే సాధ్య మని కృషి పట్టుదల ఉంటే విద్య జీవితంలో ఉన్నత స్థితికి చేరుకొని జీవిత లక్ష్యాలను సాధించడం సాధ్యం అవుతుందని ముఖ్య అతిథి సీనియర్ జర్నలిస్ట్ లింగప్రసాద్, జ్ఞాన భారతి లిటిల్ రోజెస్ విద్యా సంస్థల అధినేత రమేష్ బాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక లిటిల్ రోజెస్ పాఠశాల ఆవరణములో ఏర్పాటుచేసిన ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు తల్లితండ్రులతో పాటు ఆహ్వానించి దృశ్యాలువతో ఘనంగా సత్కరించి మిఠాయిని పంచిపెట్టారు. అంతేకాకుండా 100 ఉత్తీర్ణతలో పాలు పంచుకున్న విద్యార్థులకు అధ్యాపక బృందానికి అభినందనలు తెలుపుతూ సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రసంగిస్తూ 35 సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న జ్ఞాన భారతి విద్యాసంస్థల విద్యా సేవలు అజరా మజరమని అభినం దించారు. విద్యాసంస్థల అధినేత రమేష్ బాబు ప్రసంగిస్తూ కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థులు పట్టుదలతో చదువు కుంటే జీవిత లక్ష్యాలను అందుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యాసంస్థల అధినేత శశికళ రమేష్ బాబు పాల్గొన్నారు.

## ఆర్డీటి సంస్థ సేవలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరింపజేయాలి



తహాశీల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న వైసిపీ నాయకులు

కంబదూరు, ఏప్రిల్ 28, ప్రభాత వార్త

ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ రిజిస్ట్రేషన్ ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కంబదూరు మండలం వైసిపీ నాయకులు సోమవారం నిరసన తెలియజేస్తూ మండల తహాశీల్దార్ బాలకిషన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కరువు జిల్లా అయిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో 50 సంవత్సరాలకు పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యా, వైద్యం, గృహ నిర్మాణాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థ పై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరీ ప్రదర్శించడం సరైన పద్ధతి కాదన్నారు. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు ,మంత్రులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి ఆర్డిటీ సేవలను పునరుద్ధరింపచేసేందుకు చొరవ చూపాలని వైసీపీ నాయకులు కోరారు. లేనిపక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మారాయుడు, మండల కన్వీనర్ కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, మండల బూత్ కమిటీ కన్వీనర్ రాళ్ల అనంతపురం భీమేష్ , జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ నీలి శంకరప్ప, డాక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మయ్య, మాజీ మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ కన్వీనర్ రామస్వామి , మల్లేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ వెంకటేశులు, తాలూకా ఆర్టిఐ అధ్యక్షులు కిరణ్ , జిల్లా ఎస్సీ సెల్ మాజీ జాయింట్ సెక్రెటరీ క్రాంతి, కో ఆప్షన్ మెంబెర్ ఫయాజ్, తాలూకా మైనార్టీ అధ్యక్షుడు దాదు, వార్డ్ మెంబర్లు ఈడిగ పవన్, రాజు, చంద్రశేఖర్ , రాళ్లపల్లి గంగాధర, బేల్దారి హనుమంత రాయుడు, సునీల్, లోక్ నాథ్, రవి,ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

వైసిపి యూత్ అధ్యక్షుడు పెళ్లికి

## జిల్లా అధ్యక్షుడు అనంతకి ఆహ్వానం



పెళ్లికి ఆహ్వానిస్తున్న వైసిపి నాయకులు

కణేకల్లు, ఏప్రిల్ 28 ప్రభావార్త:

కణేకల్లు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గురుస్వామి గౌడ్ కుమారుడు యువత అధ్యక్షుడు తేజ వివాహానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంట్రామిరెడ్డి గృహం నందు ఆహ్వానం వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న, మండల ఉపాధ్యక్షులు వేమననన, మల్లికార్జున గౌడ్, లోకేష్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు తేజ, రచ్చుమర్రి నాగరాజు, మారంపల్లి తిమ్మప్ప వెళ్లి ఆయన్ని మర్యాదపూర్వకంగా పెళ్లికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మండల స్థితిగతుల గురించి కాసేపు చర్చించారు.

## వివాహ వేడుకలకు ఆహ్వానించిన ఎమ్మెల్యే



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బ్రహ్మ సముద్రం.ఏప్రిల్ 28. ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలో మే 16న జరగనున్న నా కుమార్తె చరిత, నా మిత్రుడు ముత్తినేని రాజగోపాల్ కుమారుడు రాహుల్ ఆదిత్యల వివాహ వేడుకలకు సకుటుంబ సమేతంగా విచ్చేసి వదువరులను దీవించి మా ఆతిథ్యం స్వీకరించాలని మండలంలోని కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఆహ్వానించారు.. రంగనాథ స్వామి ఆలయంలోస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.వివాహ వేడుకకు నాయకులు కార్య కర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి వదూవరులను మనస్పూర్తిగా ఆశీర్వదించాలని బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో టీడీపీ సీనియర్ నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు ఆహ్వానం పలికారు ఈ కార్య క్రమంలో శాసన సభ్యులు అమి లి నేని సురేంద్ర బాబు.కళ్యాణ దుర్గం మాజీ ఎంపీపీ.మల్లికార్జున కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు. జడ్ పి టి సి ప్రభావతమ్మ మాజీ కన్వీనర్ వెంకటేశులు. తహసిల్దార్ సుమతి. ఎంపీ డి ఓ నంద కిషోర్.మాజీ ఎంపీ పిమంజుల వన్నూర్ స్వామి.మండల పరిధిలోని సీనియర్ టీడీపీ నేతలు కార్యకర్తలు హాజరయ్యారు.

## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ పి నాగమద్ద

కళ్యాణదుర్గం రూరల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త

అనంతపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, పి నాగమద్దయ్య మరియు అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, కలిసి సోమవారం రోజున కళ్యాణ దుర్గం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించి, వివిధ నేరాలపై సమీక్ష నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. ఆ తర్వాత కింది అంశాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, కళ్యాణదుర్గంకు సూచనలు ఇచ్చారు. ఎన్ డి పి ఎల్ ఇన్‌ఫ్లోను తగ్గించడం/ సరిహద్దు నేరాల నియంత్రణ, ఛార్జ్ షీట్ ఫైల్ చేసి కేసులు త్వరగా పూర్తి చేయడం, బైండోవర్లు చేసి మరల కేసులలో నమోదు అయిన ముద్దాయిలను బ్రీచ్ అమోంట్ కట్టించడం, మద్యము దుకాణాలపై డెకాయ్ ఆపరేషన్లు చేయడం, కల్తీ కల్లు కేసులు నమోదు చేయ డం, నాటుసారాయి స్థావరాలపై నిరంతరం దాడులు చేసి కేసులు నమోదు చేయ డం, బెల్లం సరఫరా చేయు వారిపై కేసులు పెట్టడం వంటి సూచనలు చేశారు.

## చెయ్యి చెయ్యి కలుపుద్దాం ఆర్డీటిని కాపాడుకుందాం

-ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు హరిగోపాల్ మాదిగ



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

రాయదుర్గం టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలో గత 56సంవత్సరాలుగా ఆర్డీటి సంస్థ ద్వారా జిల్లాలో పేద ప్రజలు, బడుగు, బలహీన వర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఈ బీసీలో ఉన్న వెనుకబడిన వారికి కూడా అనేక రకాలుగా విద్య, వైద్యం వ్యవసాయం, మహిళా సాధికారత కళారంగం ఉన్నత విద్యా కొరకు ఆర్థిక సాయం లక్షలు పైగా గృహ నిర్మాణాలు, విద్యాలయాలు అనేక రకాలుగా సేవలు అందించిన ఆర్డీటి ని చెయ్యి చెయ్యి కలుపుకొని కాపాడుకుందామని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు హరిగోపాల్‌మాదిగ పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ఆర్డీటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం సంస్థకు రావాల్సినటువంటి ఎఫ్‌సిఆర్‌ఏ నిధులు నిలిపివేయడం చాలా భాదాకరమన్నారు. అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు యధాతథంగా ఆర్డీటి సేవలు అందించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఏటిఎల్ గోవిందు, ఎంఆర్‌పిఎస్ సమన్వయకర్త శిరిగేదొడ్డి తిప్పేస్వామి, నియోజకవర్గం నాయకులు కలుగోడు హనుమంతు, గుమ్మఘట్ట మండల నాయకులు ఎన్.బీమరాజు, డి.హీరేహాళ్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్, రాయదుర్గం మండల నాయకులు మెచ్చిరి రాము, కోటి, పట్టణ ప్రధాన కార్యదర్శి యేసుప్, చంద్రశేఖర్‌రెడ్డి, యువసేన నాయకులు నందీష్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ లో మరింత రాణించండి



విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

ప్రభుత్వ స్కూల్లో చదివినా.. కార్పొరేట్ కి ఏమాత్రం తీసిపోకుండా పదో తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన మీరు భవిష్యత్ లో మరింత ఎదగాలని ఎంపీపీ సుబ్బర హేమలత ఆకాంక్షించారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇటీవల వెలువడిన పదోతరగతి ఫలితాల్లో మండల స్థాయిలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సామాన్య రైతు కూతురు అయిన భార్గవి ప్రభుత్వ స్కూల్లో చదువుకుని 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించి మొదటిస్థానంలో నిలిచి ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. అలాగే మిగతా ఐదుగురు షామీహ 565, బాబా ఫక్రుద్దీన్ 559, శ్రీలిఖిత 557, షాహిర్ 554 మార్కులు సాధించిన వీరంతా కూడా సామాన్య కుటుంబాలకు చెందిన వారే కావడం గర్వంగా ఉందన్నారు. భవిష్యతులో మరింత రాణించి తల్లితండ్రులకు, మండలానికి మరింత మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మనాయక్, ఎంపీడీఓ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన ఈ విద్యార్థులు ఇన్ని మార్కులు సాధించడం అంటే సామాన్య విషయం కాదని, భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఎంఈవో నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు ఇన్ని మార్కులు సాధించడం వెనుక ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని.. వారి కష్టం వృథా కాకుండా ఐదుగురు విద్యార్థులు 550 పైచిలుకు మార్కులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం అతిథులతో కలిసి ఎంపీపీ విద్యార్థులకు షీల్డులు అందించి , శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ లీమారోస్, ఎంఈవో కార్యాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిఎస్‌గా గుత్తి రామకృష్ణారావు

గుత్తి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్రం ముఖ్య కార్యదర్శిగా గుత్తి పట్టణానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు చంద్ర మౌళీశ్వరరావు మనవడు రామకృష్ణా రావును ప్రభుత్వం నియమించింది. ఈయన ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఈయనను రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో గుత్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈయన 1991 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి. ఆర్థిక శాఖ కార్యదర్శిగా 14 బడ్జెట్లను శాసనసభలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకు వుంది. ఆయన జిల్లాలోని కొడిగినహళ్లి రెసిడెన్సియల్‌లో హైస్కూల్‌లో 10వ తరగతి వరకు చదివారు. అనంతరం నాగార్జునసాగర్, వరంగల్ ఖాజీపేట, న్యూఢిల్లీలో చదివి అమెరికాలో డ్యూక్ యూనివర్సిటీలో ఎంబిఏ పూర్తి చేశారు. ఆయన తల్లి గుత్తి కోట ప్రాంతవాసులు. ఆయన తాత చంద్రమౌళీశ్వరరావు స్వాతంత్ర సమరయోధుడు. అయితే ప్రస్తుతం వారి కుటుంబం నంద్యాలలో స్థిరపడింది. ఏది ఏమైనప్పటికీ గుత్తి మూలాలు వున్న కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారు. అదేవిధంగా ప్రస్తుతం రామకృష్ణారావు తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా నియామకం కావడంతో గుత్తి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన

గుత్తి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని జ్యోతి ప్రాథమిక చికిత్స కేంద్రం మరియు అనంతపురంలోని కిమ్స్ సవేరా ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన కాన వచ్చింది. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ రోగులకు ఉచితంగా గుండె సంబంధించిన పరీక్షలను నిర్వహిం చారు. వారికి ఎకో పరీక్షలను ఉచితంగా చేశారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేంద్ర, రమేష్, నిత్య, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



సిపిఎం నాయకులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీచౌక్ నుండి రాజీవ్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీచౌక్ వద్ద ఆందోళన చేపట్టారు. పర్యాటకులపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నిర్మల, రామకృష్ణ, రేణుక, మల్లికార్జున, రేవతి, రామేశ్వరి, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికుల రిలే నిరాహారదీక్షలు



కార్మికులు దీక్ష చేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

న్యాయ సమ్మతమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసి కార్మికులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా డిపో ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో కార్మికులు దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాముడు, బాబు, ఎంసిఆర్ నాయకులు, ప్రసాద్‌లు దీక్షలు చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వారు వినతిపత్రం అందచేశారు.

## వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి





శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గుంతకల్లు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో శిక్షణ శిబిరం ప్రారంభమైంది. గ్రంథాలయాధికారి పి.కమ్మన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శిక్షణా శిబిరం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అంతకుముందు గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ శిబిరాలను ప్రారంభించిందని, ఇందులో భాగంగా గుంతకల్లులో కూడా శిక్షణాశిబిరం సోమవారం నుండి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు చిత్రలేఖనంతో పాటు, తెలుగు వ్రాయడం, చదవడం, తదితర విషయాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ కళ్యాణ్‌కుమార్, గ్రంథాలయ సిబ్బంది హేమలత, రాము, తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు సప్లిమెంటరీ లో పాసవ్వండి

గుమ్మ ఘట్ట ఏప్రిల్ 28 ప్రభాతవార్త

అధైర్య పడొద్దు సప్లిమెంటరీ పరీక్షలు లో పాసవ్వచ్చు అని సోమవారం కేజీబీవీ గుమ్మగట్ట రెమెడియల్ కోచింగ్ సెంటర్ లో అనంతపురం జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజ సూచించారు రాయదుర్గం నియోజకవర్గం నుంచి ఐదు కేజీబీవీల లో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో ఫెయిల్ అయిన విద్యార్థినుల కు 128 మంది విద్యార్థులకు గాను 75 మంది విద్యార్థులు హాజరయ్యారు తగిన సూచనలు సలహాలు పరీక్షలు ఎలా రాయాలి అనే విషయాలపైన అవగాహన కల్పించారు అలాగే టీచర్స్ అందరికి కూడా పిల్లలు కచ్చితంగా పాస్ అయ్యేటట్లు జాగ్రత్తగా పిల్లల్ని చదువుకునేలా చూసుకోండి అని తెలియజేయడం జరిగింది పిల్లలందరినీ సబ్జెక్టు వారీగా ఎవరెవరు ఫెయిల్ అయ్యారు అని అడిగి అధైర్య పడొద్దు అని దృఢ సంకల్పంతో ముందు సప్లిమెంటరీ పరీక్షలు లో ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఎస్ ఓ లు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## మే 9 నుండి 20 వరకు లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

-15న గరుడోత్సవం, కళ్యాణోత్సవం, 17న బ్రహ్మ రథోత్సవం

-బ్రహ్మోత్సవాల పోస్టర్లను విడుదలలో ఈవో, అర్చకులు తదితరులు



బ్రహ్మోత్సవాల పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం వైశాఖ శుద్ధ ద్వాదశి మే 9వ తేదీ శుక్రవారం నుండి అష్టమి 20వ తేదీ మంగళవారం వరకు శ్రీమద్ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం జరుగనున్నాయి. సోమవారం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు అర్చకులు ఏ.ఎన్.ద్వారకనాథా చార్యులు, మయూరం బాలాజీచార్, కె.గుండుస్వామి, టీడీపీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, మాజీ జెడ్పీటీసీ గుర్రం సుధాకర్, మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ, ఇంద్రావతి మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్, చిన్నముష్టూరు నెట్టం రాంబాబు, ఆమిద్యాల బి.రాజశేఖర్, రాయంపల్లి రేగటి ఓబుల్‌రెడ్డి, షేక్షానుపల్లికి చెందిన గుర్రం నరేష్, ఆమిద్యాల సూరి, పెద్దముష్టూరు రామకృష్ణ, ఉరవకొండ ఎం.రామాంజినేయులు, ఎం.వరప్రసాద్ తదితరులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బ్రహ్మోత్సవాల పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం మెడలు వంచి ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించుకుందాం

-డీజీహెచ్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్, దళిత నాయకులు



విలేఖరులతో మాట్లాడుతున్న నాయకులు

ఉరవకొండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించుకొని సంస్థను పరిరక్షించుకుందామని ఆర్డీటీ మాజీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, డీజీహెచ్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్, ఉపాధ్యక్షులు సుంకన్న, మాజీ ఎంపీపీ ప్యాపిలి తిప్పయ్య అనా న్నరు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో సోమవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టుకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్‌ఏ) పునరుద్ధరణకు సమిష్టిగా కృషి చేద్దామన్నారు. సంస్థకు విదేశీ విరాళాలు రాకుండా కేంద్రం అడ్డుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపకపోతే గ్రామస్థాయి నుండి ఉద్యమం మొదలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లత్తవరం చంద్రశేఖర్, రాయంపల్లి సోమశేఖర్, హావళిగి బండారు కిరణ్, గుర్రం రామాంజినేయులు, చాబాల నరేంద్ర, చీకలగుర్కి ఓబులేసు, పొలికి ధనుంజయ, ఇంద్రావతి గంగాధర్, షేక్షానుపల్లి ప్రసాద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ

## న్యాయవాదుల నిరసన ర్యాలీ

గుంతకల్లు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



ర్యాలీలో పాల్గొన్న న్యాయవాదులు

ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు నిరసన బైక్ ర్యాలీ నిర్వహించి విధులను బహిష్కరించారు. కోర్టు ప్రాంగణం నుండి ప్రారంభమైన ర్యాలీ ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా అజంతా సర్కిల్ వరకు వెళ్లి తిరిగి గాంధీ విగ్రహం వరకు సాగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం దారుణమన్నారు. ఐడీ కార్డులు అడుగుతూ, మతాలను తెలుసుకొని కాల్పులు జరపడం హేయమైన చర్యని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగేషు, రవీంద్రకుమార్, లక్ష్మినారాయణ, ఎంఎల్ ప్రసాద్, విద్యాసాగర్, రాజశేఖర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ హేమాద్రి, వరప్రసాద్, మధుగుప్తా, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోండి

ఉరవకొండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



తహాశీల్దార్ ఎస్.మహమూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను విక్రయిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజ మాన్యంపై చర్యలు తీసు కోవాలని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి జేఏసీ నాయకులు కోరారు. పట్టణంలోని మం డల తహశీల్దార్ కార్యా లయంలో సోమవారం జరిగిన ప్రజా పిర్యాదుల వేదిక కార్యక్రమంలో తహ శీల్దార్ మహబూబ్‌బాషాకు ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు కనీస మౌళిక వసతులు కల్పించకుండా ధనార్జనే ధ్యేయంగా పాఠశాలలను నిర్వహిస్తున్నా రన్నారు. పట్టణంలోని ఒక ప్రైవేటు పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నా పంచాయతీ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి జేఏసీ నాయకులు రాజశేఖర్, ఎంఆర్‌సీఎస్ పృధ్వీరాజ్, ఎంఎస్‌ఎఫ్ గణేష్ పాల్గొన్నారు.

## నీటి తొట్టెలోపడి బాలుడు మృతి

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మృతి చెందిన బాలుడు హర్షవర్ధన్

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని ఎరడికేర గ్రామ మునందు శివలింగమ్మ నాగరాజుల కుమారు డు హర్ష వర్ధన్ 3.నీటి తొట్టెలో పడి మృతి చెందాడుపడ్డవేంటనే బ్రహ్మ సముద్రము పిహెచ్‌సికి హుటాహుటిన తీసురాగా అప్పటికీ మృతిచెందాడని తెలియచేశారు బాలుడు మృతి చెందడంతో తల్లి తండ్రుల రోదనలు వర్ణించత రం కాకుండా పోయింది

